

# విశ్వాసం

ఆమె ఎంగిలి చేత్తో కాకి నదలించదని ప్రతీతి.

వాడికీ తెలుసు ఆమె మెతుకు రాల్చదని.

అయినా, వాడికి తెలిసిందీ, ఆమెకు తెలియందీ మరొకటుంది! అది ఆ యింటి కుక్కపిల్ల!

ఆకుక్క కోసమే వాడా యింటికి రోజూ వస్తుంటాడు. కొద్దిసేపా గేటుదగ్గిరే నుంచుని, దాని వెండి కడ్డీలోంచి, ఆ కుక్కపిల్లని చూస్తుంటాడు.

చిన్నగా, బొద్దుగా ఉండే ఆ బొచ్చుకుక్కంటే, వాడి కెంతో యిష్టం! వాడికి మల్లేనే దాని మొహాన బొచ్చు వ్రేలాడుతుంటుంది వట్టు కుచ్చుల్లా. దాంతో ఆడుకోవాలని వాడికి అంతరాంతరాల్లో కోరిక!

వాడూరకే ఏయింటి దగ్గరా నుంచోడు. అలా ఊరకేనుంచుంటే దొంగంటారని వాడమ్మ చెప్పింది.

"అమ్మా!.... ఆకలి!.... అన్నం!...." అంటూ అరుస్తుంటాడు. ఆ అరుపులు వాడివో, వాడి ప్రేగులవో అర్థం కాదు.


వాడికి వయస్సు మూడేళ్ళే! కానీ, అనుభవం నాలుగేళ్ళు! తల్లి గర్భంలోనే వాడికాకలి తెలుసు. ఆహారం దొరక్క గిలగిలా తన్నుకోడం తెలుసు. అర్థాకలితో జీవించడమూ తెలుసు.

వాన్ని లోకంలోకి లాగాక, గుక్కపెట్టి ఏడ్వడమూ, ఏడ్చి, ఏడ్చి నిద్రపోవడమూ తెలుసుకున్నాడు. ఆపైన చలికీ, ఆకలికీ, ఎండకీ సర్దుకుపోవడం నేర్చుకున్నాడు. తల్లి చంకలోనే లోకుల తిట్లు, శాప నార్థాలు జీర్ణించుకున్నాడు.

అలా వాడికి మొట్ట మొదట తెలిసింది 'ఆకలి' తరువాత 'అమ్మ' ఆపై 'కసిరే లోకం.'

అందుకే వాడికి వయసుకు మించిన అనుభవం!

ఆరోజు కూడా మామూలుగా వాడు ఆ యింటి




గన్ను కృష్ణమూర్తి